# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 209 | హైదరాబాద్ | మంగళవారం | 12- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి

- తెలంగాణ ఏమీ కోల్పోలేదు
- కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు
- ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత
- కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం
- మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి
- మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి
- జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్11ప్రజాక్షేత్రం:**

గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీా కలో÷-పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల పక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్‌లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి మిగతా 2లో..

# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాజ్‌నాథ్ సింగ్, తదితరులు

2లో



# ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య డిమాండ్

2లో



# 2,94,427.25 కోట్లతో ఏపి వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు
- గత ప్రభుత్వ విధానాలతో కుదేలయిన ఆర్థికరంగం
- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి,నవంబర్11 ప్రజాక్షేత్రం:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా మిగతా 2లో..

# రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

- కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- అధికారులను సూచించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 11ప్రజాక్షేత్రం:**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై



అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

# చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి

- అడ్డగోలు నిర్ణయాలతో రైతులు ఆగం అవుతున్నారు
- ఏడాది పాలనలో ఏం లాభం లేదు : కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 11 ప్రజాక్షేత్రం:**

ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో చేతకాని హామీలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అవి అమలు చేయాలంటే సీఎం రేవంత్‌కు తల పానం తొకకు వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ మిగతా 2లో...

# యమున నదిలో కలుస్తున్న వ్యర్థాలు

- స్నానాలకు దిగిన వారికి వ్యాధులు ప్రబలే అవకాశం
- హెచ్చరిస్తున్న ఆరోగ్య నిపుణులు


2లో



# సచివాలయం పరిధిలో 144 సెక్షన్ విధింపు

**హైదరాబాద్ నవంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ఆంక్షలు విధించింది. సచివాల యం నుంచి 500 మీటర్ల పరిది లో 144 సెక్ష న్ విధించింది. ధర్నాలు,



ర్యాలీలను నిషేధిం చింది. ఇందిరా పార్క్ లో ధర్నాలు, ర్యాలీలు తీసుకోవచ్చని పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవలే సచివాలయంలో వాస్తు మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

మంగళవారం 12 నవంబర్ 2024

# ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి

మెదటిపేజీ తరువాయి

సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు విని యోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు.

అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

మెదటిపేజీ తరువాయి

అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

న్యూఢిల్లీ,నవంబర్11(ప్రజాక్షేత్రం:

భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

### సచివాలయం పరిధిలో 144 సెక్షన్ విధింపు

మెదటిపేజీ తరువాయి

మార్పులు చేసిన విషయం తెలిసిందే. లుంబిని పార్క్ ఎదురుగా ఉన్న ప్రధాన గేట్‌ను శాశ్వతంగా మూసివేసింది. ఎన్టీపార్క్ వైపు ఈశాన్యంలో మరో గేటు నిర్మాణం చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ గేటు నుంచే ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయంలోకి వెళ్లనున్నారు. ఇక సౌత్ ఈస్ట్, నార్త్ ఈస్ట్ గేట్లను కలుపుతూ 27 ఫీట్లతో రోడ్డు మార్గాన్ని నిర్మించడానికి అనుమతులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

### రాజ్య స్థరీయ బాల్ వైద్యానికి ప్రదర్శిని 2024-25 జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆహ్వాన పత్రాలను అందించిన ఎమ్మెల్యే జారె

భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావుపేట ప్రజాక్షేత్రం న్యూస్ నవంబర్ 11



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గారికి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు గారికి, రాష్ట్ర హస్త సాంకేతిక కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ గారికి ఈనెల 18 నుంచి 20వ తారీకు వరకు అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నిర్వహించే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రావలసిందిగా ఆహ్వాన పత్రాలను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి అందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు..

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

బెంగళూరు, నవంబర్ 11 ప్రజాక్షేత్రం:

కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు. ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పు కోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝూరండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిందని మోదీ ఆరో పిం చారు. మహారాష్ట్ర, జారండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300-700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.

## చేతకానప్పుడు హామీలు ఎందుకివ్వాలి

మెదటిపేజీ తరువాయి

ఎద్దేవా చేశారు. చేతకానప్పుడు అసలు హామీలు ఎందుకివ్వాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎగ్గొట్టడం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేతకాని హామీలు ఇవ్వడమెందుకు, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం ఎందుకని ప్రశ్నించారు. అడ్డగోలు నిర్ణయాల తో అన్నదాతను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతోషంగా సాగిన వ్యవసాయాన్ని సంక్షోభంగా మార్చారని విమర్శించారు. నిన్న వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు, నేడు యాసంగి పెట్టుబడి సాయానికి పాతరేస్తారట అని ఫైరయ్యారు. దగా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతులకు రేవంత్ ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ఇంతకంటే దిక్కుమాలిన ఆలోచన ఇంకొకటి ఉంటదా అని విమర్శించారు. రేవంత్ ఏడాది ఏలికలో తెలంగాణ రైతుకు గోస తప్ప భరోసా లేనే లేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎవరేంటో మరోసారి తేలిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ నినాదం, విధానం జై కిసాన్ అని, కాంగ్రెస్ పాలసీ ఎప్పటికీ నై కిసానే అని మండిపడ్డారు.

## 2,94,427.25 కోట్లతో ఏపి వార్షిక బడ్జెట్

మెదటిపేజీ తరువాయి

కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిసథాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య - రూ.2,326 కోట్లుఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,పంచాయి తీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు, గృహ నిర్మా ణం - రూ. 4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు, పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు కేటాయించారు. ఇకపోతే లోపభూయిష్ట మైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిం దని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమి తికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం ,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

## యమున నదిలో కలుస్తున్న వ్యర్థాలు

న్యూఢిల్లీ,నవంబర్ 11(ప్రజాక్షేత్రం:

యమున నదిలో మునిగితే పుణ్యం రావడం దేవుడెరుగు.. రోగాల బారీన పడే అవకాశం ఉందని నిపుణలు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిని చూస్తే హిమనీనాదాల్లోని గడ్డ కంటిన మంచుపలకాలు గుర్తుకువస్తున్నాయా లేదా ఏదైనా భారీ సినిమా కోసం వేసిన స్పెషల్ ఎఫెక్ట్‌లా కనిపిస్తోందా. అయితే మీరు పొరపడినట్లే. నీలి నింగిలో కదలాడుతున్న తెల్లటి మేఘాలు కావు ఇవి. హిమగిరుల్లో కరుగుతున్న మంచుకాదు ఇది. యమునా తీరానా నల్లటి నీటిలో తెల్లగా తేలియాడుతున్న విషపు నురుగులు ఇవి. నమ్మశక్యం కాకున్నా ఇది నిజం. యమునా నదీలో ప్రవహిస్తున్న అత్యంత విషపు నురుగులు ఇవి. పుణ్యనదుల్లో ఒకటైన యమునా జలాలు అత్యంత కలుషితంగా మారాయనడానికి ప్రత్యేక సాక్ష్యాలు ఇవి. పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలు నదిలో కలుస్తుండటంతో విషపు నురుగులు తేలియాడుతున్నాయి. 90 శాతం వ్యర్థ జలాలు, 58 శాతం వ్యర్థాలు యమునా నదిలో కలుస్తున్నాయి. శుద్ధి చేయని మురుగు నీటిని కూడా యమునలోకే వదిలేస్తున్నారు. మురుగు నీటిలో పాస్ఫేట్, ఆమ్లాలు ఉంటాయి. ఇవే విషపూరిత నురుగుగా ఏర్పడటానికి కారణమవుతుంది. ఈ కారణంగానే కొన్ని రోజులుగా యమునా నదిలో భారీగా నురుగులు వస్తున్నాయి. యమునా నదికి పురాణాల్లోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇది హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ గుండా ప్రవహిస్తూ ప్రయాగ వద్ద గంగా నదిలో కలుస్తుంది. గంగా నదికి ఎలాంటి పవిత్రత ఉందో అంతే పవిత్రత, పవనత యమునకు వచ్చాయి. అందుకే గంగా తర్వాత యమునాను పలుకుతారు. అలాంటి పుణ్యనది ఇప్పుడు కాలుష్యానికి అడ్డాగా మారింది. ఒకప్పుడు యమునాలో మునిగితే పుణ్యం వచ్చేది. కానీ ఆ పుణ్యం కోసం మయునాలో మునిగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికే వాయు కాలుష్యంతో కకావికలమైన ఢిల్లీవాసులను ఇప్పుడు నీటి కాలుష్యం భయపెడుతోంది. దేశ రాజధాని గుండా ప్రవహించే మయునా నది కాలుష్య కాసారమవుతూ విషాన్ని విరజిమ్ముతోంది. నదిలో కలిసిన రసాయనాల నురుగులుగా తేలుతున్నాయి. నదిలోని నీరు కూడా కనిపించనంత మందంగా రసాయనాల నురుగులు అలుముకున్నాయి. నది మొత్తాన్ని ఆక్రమించేశాయి. ఫ్యాక్టరీల నుంచి మురుగు నీరు, వ్యర్థాలను వదులుతుండటంతో యమునా నదిలో విషపూరితమైన తెల్లటి నురగ ప్రవహిస్తోంది. ఇక కార్తీక మాసం సందర్భంగా ఉత్తర భారతంలో నిర్వహించే ఛత్ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజల్లో భాగంగా గంగా, యమునా నదుల్లో పుణ్య స్నానాలను ఆచరించి సూర్యభగవానుడికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహిస్తారు.

## సహాయాన్ని అందజేసిన NMR & BGR



**నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్ 11( ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల యాదయ్య కుమారుడు గుర్రాల స్వామి మరియు కొత్తపల్లి నాగరాజు వాళ్ల తండ్రి కొత్తపల్లి నర్సింలు అకాల మరణించడం విషయం తెలుసుకున్న పటాన్చెరువు కాంసెన్సీ చిట్కుల్ గ్రామం నీలం మధు ముదిరాజ్ పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ ఈ రెండు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాతోని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు ముదిరాజ్ మాజీ ఎంపిటిసి గొల్ల నాగయ్య యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య ముప్పిడి సత్తయ్య బుర్ర రామ గౌడ్ గుర్రాల బాలేష్ పిల్లి చంద్రయ్య గుర్రాల గణేష్ బబ్బురి రాములు యాదవ్ బబ్బిరి మల్లేశం యాదవ్ మంగళపర్తి అంజయ్య యాదవ్. గాండ్ల కిష్టయ్య అందే హనుమంతు గుర్రాల పెద్ద బాలేష్ గుర్రాల శివయ్య గుర్రాల మల్లేష్ గుర్రాల శంకర్ కానుకుంట నరసింహులు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హార్దిక సహాయం



**మెదక్ జిల్లా నవంబర్ 11 (ప్రజాక్షేత్రం,)**

హవేలీ ఘనాపూర్ మండలం రాజుపేట గ్రామంలో వారం రోజుల క్రితం బోయని సాయిలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కుటుంబానికి 5000 రూ 5వేల రూపాయలు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సాయ గౌడ్... విలేజి అధ్యక్షులు ఆంజనేయులు ఉపాధ్యక్షులు గోపాల్ సోషల్ మీడియా సంతోష్ గౌడ్ ఉప సర్పంచ్ గంగయ్య పార్టీ నాయకులు పాండురంగారావు. బాబా గౌడ్. కలకుంట్ల అశోక్. మంగలి విట్టల్. నల్ల పోశయ్య. చింతకుంట సాయిలు . సైదా గౌడ్. బోళ్ళ కిషన్ . భూమయ్య. మల్లేశం. సత్యనారాయణ. రామారావు. భూష గౌడ్. బోయిని సిద్దయ్య. తదితరులు పాల్గొన్నారు

### MDRఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నిత్యావసర కిట్ల పంపిణీ

- పేదలకు కిట్లను అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజు.




**సంగారెడ్డి జిల్లా నవంబర్ 2( ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంపేద, మధ్యతరగతి, వృద్ధులు, విదవలు, ఇంటికి ఎలాంటి పెద్ద దిక్కు లేకుండా ఉంటున్న ప్రజలు ఆకలితో అల్లాడకుండా చూడాలనే గొప్ప ఉద్దేశంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రతి నెలా నిత్యావసర సరుకుల కిట్లను అందిస్తోంది. ఇందులో భాగంగా పేదలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు తన చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కూలీ నాలీ చేసుకొని బతికే పేదలకు నిత్యావసర సరుకుల ఖర్చు భారం తగ్గించేలా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా ఈ పంపిణీ సజావుగా కొనసాగుతోంది. ప్రతి నెలా ఇలా సరుకులు ఇవ్వడం వల్ల తమకు గొప్ప ఊరట దక్కుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించండి

- వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం వినతి
- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, నవంబర్11(ప్రజాక్షేత్రం):**

విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌కు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్టి జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియున్ల విశాఖ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్




ను కలిసి స్కూల్ ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం సమర్పించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ్‌లు ఇందుకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. తాజాగా తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో అక్కడ జర్నలిస్టుల ఫిల్లలకు ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని వివరిస్తూ, అందుకు సంబంధిచిన ఉత్తర్వులను అందజేశారు. 2016 నుంచి విశాఖ ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు ఫీజు రాయితీ కల్పించిన ఉత్తర్వులను కూడా కలెక్టర్‌కు సమర్పించారు. దీంతో వాటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లాలో కూడా జర్నలిస్టుల ఫిల్లలకు స్కూల్ పీజు రాయితీ కల్పించే విషయమై తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ్‌లు మాట్లాడుతూ స్కూల్ ఫీజుతో పాటు, ఇంటర్‌కు సంబంధించి కూడా గతంలో కొన్ని కళాశాలలు జర్నలిస్టులకు రాయితీ ఇచ్చాయని, కాబట్టి ఆ దిశగా కూడా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం పత్రికల అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ జగన్మోహన్, కార్యదర్శి కే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్, ఫెడరేషన్ గాజువాక విభాగం అధ్యక్షుడు పితాని సూర్య ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులు బి శిరీష, బాలు, కోశాధికారి జి రాంబాబు, సహాయ కార్యదర్శి జి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలు ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం అన్యాయం

- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఐ ఏఐటీయూసీ డిమాండ్ !!
- అక్కయ్యపాలెం జె సి ఎల్ కార్యాలయం వద్ద నిరసన !!!




**అక్కయ్యపాలెం, నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ధర్నా నుద్దేశించి సిపిఐ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎం పైడిరాజు, జి ఎస్ జె అత్యుతరావు తదితరులు మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీ మారుస్తామని, ఆందరికి ఉచితంగా ఇసుక ఇస్తామని, సంక్షేమ బోర్డును పున:ప్రారంభించి భవన నిర్మాణ కార్మికులని ఆదుకుంటామన్నామని తెలిపారని, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ, ఎఐటియుసిలు ఉచిత ఇసుక ఇవ్వాలని సంక్షేమ బోర్డు పున:ప్రారంభించాలని జరిపిన ఉద్యమానికి మద్దతు కూడా ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చి నేటికీ అమలు జరపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50,00,000 మంది భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని కొత్త ఇసుక పాలసీ ప్రవేశపెట్టారు కానీ అందరికీ ఇసుక ఉచితమేనని 'ప్రకటించారు గాని ఆచరణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సిపిఐ ఎఐటియుసి కోరుచున్నదని తెలిపారు ఇప్పుడు ఇచ్చిన జి.వో. నెం. 66ను రద్దు చేయాలి. అలా చేయకపోతే కూటమి ప్రభుత్వం ఇసుక పాలసీ నిర్వీర్యం అవుతుందని భావిస్తున్నామని ఇసుక మాఫియాను ఖచ్చితంగా అరికట్టాలని ఇచ్చిన మాట ప్రకారం సహజ ప్రకృతి సంపదఅయిన ఇసుకను ఉచిత సరఫరా చేసి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నిర్మాణ రంగంపై ఆధారపడిన భవన నిర్మాణ కార్మికులకు మేలు చేకూరుతుందని కూటమి ప్రభుత్వం గ్రహించి సరైన నిర్ణయం తీసుకోవాలని సిపిఐ ఎఐటియుసి తరుపున సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారి రవికుమార్ గారికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఆర్ శ్రీనివాసరావు, కె సత్యనారాయణ, కె సత్యంజనేయ, ఎం మన్మధరావు, ఎస్ కె రెహమాన్, జి రాంబాబు, జె డి నాయుడు, ఎం ఏ బేగం, ఎన్ నాగభూషణరావు ఎన్ ఆసిరినాయుడు, ఎం రాము, ఏ రమణ, ఏ అన్నపూర్ణ, ఎన్ అన్నపూర్ణ, కె వనజాక్షి, బి పుష్పలత, ఏ దేముడమ్మ, కె లక్ష్మణరావు, సీహెచ్ కాసుబాబు, వి నల్లయ్య, ఏ ఆదినారాయణ తదితరులతో పాటు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా గ్రేటర్ విశాఖపట్నం కళింగ కోమటి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**ఎంవిపి కాలనీ, నవంబర్ 10 (ప్రజాక్షేత్రం):**

ఎంవీపీ కాలనీ టిటిడి కళ్యాణ మండపం లో సామూహిక రమా సత్య నారాయణస్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా గ్రేటర్ విశాఖపట్నం కళింగ కోమటి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్కా జోస్యులు రమేష్‌శర్మ గారి పౌరోహిత్య సమక్షంలో రమాసత్య నారా యణ స్వామివ్రతాన్ని వైభవంగా జరిపారు. వత్రంలో పాల్గొన్న భక్తులకు విశాఖ జిల్లా కళింగ కోమటి యూత్ అసోసియేషన్ దంపతులు కు పూజా సామాగ్రిని అందజేశారు. వ్రతంలో పాల్గొనే భక్తులు తమ పేర్లను గోత్ర నామాలతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్షిణ నియోజ కవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ , ( వి ఎం ర్ డి ఏ )చైర్మన్ ఎం . ప్రణవ్ గోపాల్ రాష్ట్ర కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు , రాష్ట్ర కళింగ వైశ్య ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాస రావు, కోశాధికారి పి. సాయి కిరణ్ ,మాజీ చైర్మన్ అందవరపు సూరి బాబు , రాష్ట్ర కళింగ వైశ్య సంఘం నాయకులు మరియు ఉత్తరాంధ్ర ప్రాంతీయ సంఘ అధ్యక్షులు కార్యదర్శులు ,కొసాది




కరులుతో పాటు కుటుంబ సభ్యులు విశాఖ జిల్లా కళింగ కోమటి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లాడి సురేష్, సెక్రెటరీ సూరు చంద్రశేఖర్, క్యాషియర్ కింతలి గురు చరణ్ , గౌరవ అధ్యక్షులు కోరాడ రామకృష్ణ, సకలాభక్తులు సతీష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య మీడియా కోఆర్డినేటర్ పొట్నూరు గణేష్, వైశ్య రాజు మోహన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని సత్య దేవుని కరుణా కటాక్షలు పొందారు.

# నకిలీ విలేకరుల ఆట కట్టించండి

- జిల్లా ఎస్పీని కోరిన ఫెడరేషన్ నాయకులు

**అనకాపల్లి, నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**


సోషల్ మీడియా పేరుతో హల్‌చల్ చేస్తున్న నకిలీ విలేకరుల ఆగడాలకు అడ్డుకట్టవేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్‌జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను కోరారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో నకిలీ విలేకరుల హవా ఎక్కువగా ఉందని, బైకులపై, కార్లపై ప్రెస్ స్టిక్కర్స్ పెట్టుకుని ఛలామ ణి అవుతున్నారని అన్నారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టి నకిలీ విలేకరుల బెడద నివారించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సదరు రిపోర్టర్ అక్రిడేషన్ కార్డు లేదా పత్రికల యాజమాన్యాలు ఇచ్చిన ఐడెంటిటీ కార్డు విధిగా పోలీసులకు చూపాలి. లేనిపక్షంలో సదరువాహనాన్ని సీజ్ చేసి నకిలీగా చెలామణీ అవుతున్న వ్యక్తి పై కేసులు నమోదు చేయాలని కోరారు.



అలాగే అధికారిక కార్యక్రమాలకు సోషల్ మీడియా ప్రతి నిధులు హాజరు అవుతున్నారని, ఈ కారణంగా నిజమైన జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు భాషా, జూమ్‌శేఖర్, నాగ,నటరాజ్, నాగుతదితరులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కూలీలకు, ఉద్యోగులకు రక్షణ ఏది..?

**భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట నవంబర్ 11 ప్రజాక్షేత్రం న్యూస్:**



ఇటీవల దమ్మపేట మండలం అప్పారావుపేట జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందటంతో ఫ్యాక్టరీ ఆవరణలో భద్రత లోపాలు బహిర్గతమయ్యాయి. దినసరి కూలీలుగా, చిరు ఉద్యోగులుగా ఫ్యాక్టరీ పనులే ఆధారంగా జీవిస్తున్న వారికి ఫ్యాక్టరీలో కనీస రక్షణ కరువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పలువురు ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ను వివరణ కోరగా ఇకపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావుపేట ప్రజాక్షేత్రం న్యూస్: నవంబర్ 11**

శివాలయాలకు పోటెత్తిన భక్తులు కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా అశ్వారావుపేట మండలం, మామిళ్ళవారిగూడెం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలన్నీ దీపకాంతులతో వెలిగిపోతుండగా శివయ్యను దర్శించుకుని భక్తులు పరవశించిపోతున్నారు. శివ నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, తమ భక్తిని చాటుకుంటారు. అయ్యప్పలు, హనుమానులు, భవానీదేవులు మాల దీక్ష భక్తులు భారీగా తరలివచ్చారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

- చలో కలెక్టరేట్ అడ్డుకున్న పోలీసులు
- ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణతో పాటు పలువురు అరెస్టు




**విశాఖపట్నం, నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహా ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయానికి రాలీగా బయలుదేరుతున్న కార్మికులను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణతోపాటు జిల్లా అధ్యక్షులు కోటా సత్తిబాబు నాయకులు ఏం. మదన్ మోహన్ బి ప్రతాప్. కూన కృష్ణారావు ఎన్. సూర్యనారాయణ.కె ఈశ్వరరావు ఎం యోగి. దాలి బాబు.రామకృష్ణ. రమనేశ్వరి ఆర్ సత్తిరాజు. బోర. రమణ. ఆర్ కృష్ణ.సూరిబాబు తదితరులును అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనం పై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉన్నదిఅన్నారు . గత జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అడ్డం పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు పేరుతో నిర్మాణ యాజమానులు.ప్రభుత్వ సంస్థలు నుండి కోట్ల రూపాయలు వసూలు చేసుకున్నజగన్ సొంత ప్రయోజనాలకు వాడుకున్నారుతప్ప కార్మికులకు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదున్నారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని నేడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి రాగానే అవన్నీ మరిచిపోయి చంద్రబాబు ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50 లక్షల మంది కార్మిక ప్రయోజనాల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు, విధులు, వినియోగం పై చర్చించి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దుర్మార్గంఅని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుంచి ప్రారంభమైన రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అమలు చేస్తూ కార్మికులకు ఇతర సౌకర్యాలు కల్పిస్తూ చర్చించాలని డిమాండ్ చేశారు సంక్షేమ బోర్డు పునరుద్ధరించి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా బోర్డు ద్వారా కార్మిక స్కీం లు ప్రయోజనాలు అమలు చేయాలని.. బోర్డు నుండి గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను . అలాగే రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నుంచి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ బోర్డుకి రావలసిన వాటాను తెలంగాణ ప్రభుత్వం నుండి రప్పించాలని డిమాండ్ చేశారు కొత్త ఇసుక పాలసీని పెట్టి . అందరికీ ఇసుక ఉచితమే అంటూ ప్రకటించి . ఆచరణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదున్నారు కొంతమంది దళారీలు ఇసుక బ్లాక్లో చేసి అధిక ధరలకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వమే అన్ని నగరాలలో స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక సరఫరా చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇసుక రీచ్ల వద్ద నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని అక్రమ ఇసుక . అరికట్టి సహజ సంపద అయిన ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చి కార్మికులు కు ఉపాధి కల్పించాలనిప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైం లు యివ్వాలని, పెరిగిన స్టీల్, సిమెంట్, ఐరన్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు కేలం శివ.కోటాన. ఆనంద్. ఎన్ మధు . వినోద్. లక్ష్మీనారాయణ. జి సతీష్ అప్పలస్వామి వెంకట్ . పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజి వర్క్‌ను పర్యవేక్షించిన డాక్టర్ కందుల



**విశాఖ, దక్షిణం నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

స్థానిక 32వ వార్డు అల్లిపురం నెరేళ్ల కోనేరు సిపిఐ ఆఫీస్ నుంచి చావుల మధుం వరకు కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను విశాఖ దక్షి ణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అక్కడ సిబ్బందితో మాట్లాడి కొనసాగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం డాక్టర్ కందు ల నాగరాజు మాట్లాడుతూ 32వ వార్డులో అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.అభివృద్ధి పనులలో భాగంగా ఇటీవల వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ పనులు నిరాటంకంగా సాగుతున్నట్లు చెప్పారు. అధికారులు, సిబ్బంది కూడా పనులు పూర్తి అయ్యేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.ఇక్కడ సిపిఐ ఆఫీసు నుంచి చావుల మధుం ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.వార్డులో దశలవారీగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.రానున్న రోజులలో 32వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, అలాగే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పై లగచర్ల గ్రామస్తుల దాడి

- మరి మా పరిస్థితి ఏంటి.?
- తాహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్.
- నిందితుల పైన కఠినంగా చర్యలు తీసుకోవాలి.



**పెద్దేముల్ నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ పై దుద్యాల మండలం, లగచర్ల గ్రామస్తుల దాడిని ఖండిస్తూ.. సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు రెవెన్యూ సిబ్బంది. ఈ క్రమంలో, సిబ్బంది మొత్తం తాహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి బయటికి వెళ్లారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఏకంగా జిల్లా కలెక్టర్ పైన ఇలాంటి విచక్షణ రహితమైన దాడులు చేస్తే, మరి..మాలాంటి వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎవరైతే దాడులకు పాల్పడ్డారో అట్టి వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టదిట్టంగా భద్రత ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇలాంటి ఘటనలను తిప్పికొడుతూ ప్రజలకు ఇంకా మంచి సేవలను అందించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఎమ్మార్వో పేర్కొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని పండించాలి:సుధారాణి

- సాధారణ పద్ధతితో పోలిస్తే అధిక దిగుబడి ఉంటుంది.



**పెద్దేముల్ నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి విత్తనాలు నాటుకోవాలని శాస్త్రవేత్త సుధా రాణి పేర్కొన్నారు. సోమవారం పెద్దేముల్ మండల పరిధిలోని ఇంధూర్ క్లస్టర్ రైతు వేదికలో పత్తి పంట సాగు పైన రైతుల సమక్షంలో, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ... రైతులు సాధారణ పద్ధతిలో కాకుండా నూతన పంట సాగు విధానాలను అనుసరించాలని వారు సూచించారు. ముఖ్యంగా పత్తిని సాగు చేసే విధానంలో మేలు రకపు విత్తనాలను కొనుగోలు చేసి, సరైన క్రమంలో నాటుకోవాలని వారు తెలియ జేశారు. విత్తనాలు నాటుకునే విధానం... పద్ధతులు పాటించాలని తెలి పారు. విత్తనాలు నాటే విధానం ప్రతి ఒక్క మొక్కకు మధ్య దూరం 15 సెంటీమీటర్లు ఉండేలా చూసుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా సాధారణ పద్ధతుల కంటే అధిక సాగరత విధానంలో పత్తిని సాగు చేస్తే మంచి దిగుబడి తో పాటు కలుపు సమయంలో అధిక భారాన్ని అధి గమిం చవచ్చని అన్నారు. కాబట్టి అధిక సాంద్రత గల పద్ధతులను రైతులు పాటిం చాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ సందర్భంగా తాండూర్ డాక్టర్ C. సుధారాణి గారు మాట్లాడుతూ.. అధిక సాంద్రత పత్తి ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ పద్ధతిలో సాగుకు తేలికపాటి నేలలు చాలా అనుకూలమని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతుల కు సూచించారు. సాధారణ పత్తి సాగులో కూలీల కొరత తీవ్రంగా ఉందని వివిధ దశల్లో పత్తి తీయడం రైతులకు భారంగా ఉందని వివరించారు. కావున అధిక సాంద్రత యాంత్రికరణతో పత్తి విత్తుకోవచ్చని, దీని వలన విత్తనాలు సరైన లోతులో విత్తడం వలన మొలక మంచిగ వస్తుందని అన్నారు. ఈ క్రమంలో తాండూర్ డివిజన్ ఏ.డి.ఏ రుద్ర మూర్తి గారు మాట్లాడుతూ.. అధిక సాంద్రత ప్రత్తిలో, సాధారణ పత్తితో పోలిస్తే,అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల రైతులు, శాస్త్రవేత్తలు, గ్రామ ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల తాకిడి



**భద్రాద్రి కొత్తగూడెం అన్నపురెడ్డిపల్లి ప్రజాక్షేత్రం న్యూస్: నవంబర్ 11**

అన్నపురెడ్డిపల్లిలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తుల తాకిడి పెరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కోనేటి స్నానాన్ని ఆచరించారు. అనంతరం దీపాలను వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పంటను నాశనం చేసిన దుండగులు



**భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట ప్రజాక్షేత్రం:నవంబర్ 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో 70 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నాటువంటి మారుతి రామారావు అనే రైతు తన పొలాన్ని ఈరోజు కొంత మంది ఇతర కులస్తులు వచ్చి అధికారుల సహకారంతో తన పంట పొలాన్ని దున్ని, పంటనునాశనం చేసి తనను బెదిరించడం జరిగిందని బాధితులు మీడియాకు తెలపడం జరిగినది,ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుడు 70 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నటువంటి పొలాన్ని ఇతర కులస్తులు చెప్పిన మాటలు నమ్మి అధికారులు వారికి తొత్తులుగా మారి పంట పొలం నాశనం చేయటం ఎంతవరకు సమంజసం అని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై ఐటీడీఏ పీవో మరియు జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయగలరని బాధితులు వాపోయారు స్థానిక ఎస్సై ని వివరణ కోరగా కోర్టు నుంచి ఎవరు నోటీసులు తెచ్చుకున్న ప్రొటెక్షన్ కల్పిస్తామని అందులో మా ప్రమేయం ఏం లేదని తెలిపారు.

## రావులపల్లి కలాన్ గ్రామానికి వైకుంఠ రథం అందజేత




**శంకర్ పల్లి నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన వానరాసి క్రిష్ణమూర్తి వారి నాన్న, నానమ్మ జ్ఞాపకార్థంగా రావులపల్లి కలాన్ గ్రామ పంచాయతీకి వైకుంఠ రథం డొనేట్ చేశారు. సోమవారం ఈ వైకుంఠ రథం ప్రారంభోత్సవానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకుడు బద్దం కృష్ణరెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, పర్వేద ఎంపీటీసీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- అనుమతులు తప్పనిసరి.. ఎస్ఐ




**పెద్దేముల్ నవంబర్11(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై గిరి తెలి పారు. సోమవారం పెద్దేముల్ మండల పరిధిలోని "మన్సన్ పల్లి" గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు నమ్మ దగిన సమాచారం మేరకు అక్కడ వెళ్లి చూడగా, ట్రాక్టర్ నెంబర్ AP 07DE5430, "గోపాల్ నాయక్ "మరియు ట్రాక్టర్ నెంబర్ TS 34TA 8583 "మెగావత్ రమేష్" అను వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా.. మన్ సంపల్లి వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరి వెల్లడించారు. అనంతరం తాహసిల్దార్ ముందు హాజరు పరచగా,ఎవరైనా ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే, కఠినమైన చర్యలు తీసుకుంటాము అని ఆయన హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా రైతుల కన్నెర్ర..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై రాళ్ల దాడి

**వికారాబాద్, నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**



జిల్లాలోని లగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళ నకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్ల పై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహ నాలు ధ్వంసమ య్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజ కవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎక రాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేప థ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చే శారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రా యసే కణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహిం చేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరం గా ఉండ టం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికా రులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయ



త్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారు లకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది. వికారాబాద్‌లో ఫార్మా సెజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే ఫార్మా సెజ్ ఏర్పా టుతో తమ భూముల సారం కోల్పోతాయని.. అలాగే ఫార్మా కంపెనీల నుంచి వచ్చే పొల్యూషన్ వల్ల భూసారం పోతుందని, పం టలు తీవ్రంగా నష్టపోతాయని, తమ జీవనా ధారం కోల్పోతా మని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా సెజ్‌ను ఏర్పాటు చేస్తే కాలుష్యం పెరిగితే భూములతో పాటు సర్వం కోల్పోతా మేమో అన్న భయం రైతుల్లో ఉంది. అయితే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఈరోజు ప్రజాభిప్రాయసేకరణ చేప ట్టారు అధికారులు. ఈ క్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

- మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్.



నర్సాపూర్ నియోజకవర్గం నవంబర్, 11. (ప్రజాక్షేత్రం)

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకొని ఆరు గ్యారెంటీలను అమలు కొరకు ప్రభుత్వం పై వత్తిడి తేవాలని మాజీ జడ్పీ కోఆప్షన్స్ సభ్యులు మన్సూర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీని, స్థానిక ఎమ్మెల్యేను వ్యక్తిగత దుషన చేయడాన్ని ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాం అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చి 11 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గులేకుండా ఎదురుదాడికి దిగుతున్నారని ఆయన విమర్శించారు. కొల్చారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షకు రైతుల నుండి విశేష ఆదరణ లభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడికి పోతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ను విమర్శించడం మానుకుని చేస్తున్న అభివృద్ధికి కలిసి రావాలని మాజీ మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అన్నారు.




## మాజీ మంత్రి హరీష్‌రావు, బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్‌ని కలిసిన బీ ఆర్ ఎస్ శ్రేణులు



నర్సాపూర్ నియోజవర్గం. నవంబర్, 11. (ప్రజాక్షేత్రం)

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని హైదరాబాద్ నగరంలో మర్యాద పూర్వకంగా నర్సా పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి మరియు నియోజ కవర్గ స్థాయి బీఆర్ఎస్ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి,సత్యం గౌడ్,ప్రసాద్ , షేక్ హుస్సేన్, ఎల్లమయ్య , గుంజరి ప్రవీణ్ , నరహరి, కాంతారావు, రాజు, నవీన్,శేఖర్ ,పోచయ్య , చక్రి,లక్ష్మణ్,ప్రభు,తదితరులు పాల్గొన్నారు


## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పోటెత్తిన భక్తులు



శంకర్ పల్లి నవంబర్ 11 (ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల చందిప్ప గ్రామ 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామి దర్శనం కొరకు క్యూలైన్లో భక్తులు గంటల తరబడి వేచి ఉన్నారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు సాయిశివ మాట్లాడుతూ కార్తీక మాసం మహాశివునికి పవిత్రమైన రోజులు గా భావిస్తారని, సోమవారం భారీగా భక్తులు దర్శించు కుంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ



మద్దూరు పట్టణం నవంబర్ 11 ప్రజాక్షేత్రం:

మద్దూర్ కేంద్రంలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలను నారాయణపేట జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయిల్, కూల్ డ్రింక్స్ , మటన్ , చికెన్, రైస్ , కూరగాయలు, తదితర సామాన్లను పరిశీలించారు. కాలం చెల్లిన వస్తువులను వాడి ప్రజలను అనారోగ్యాలకు ముప్పు తెస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమన్వయంతో పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలి

- గ్రూప్-111 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి
- అదనపు కలెక్టర్ నగేష్




మెదక్ జిల్లా నవంబర్ 11( ప్రజాక్షేత్రం)

మెదక్ జిల్లాలో అధికారులందరూ సమన్వయంతో గ్రూప్-111 పరీక్షను విజయవంతంగా పూర్తి చేసేలా చూడాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17,18 వ తేదీన నిర్వహించే గ్రూప్-111 పరీక్షపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, తో కలిసిఅదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17,18 వ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకు , మధ్యాహ్నం 03.00 గంటల నుండి సాయంత్రం-5-30 కొనసాగే గ్రూప్-111 పరీక్షకు జిల్లాలో 5867 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ -06, రూట్ ఆఫీసర్స్ -06, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ -19, విధులు నిర్వహిస్తారని తెలిపారు.కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా



ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ -111 పరీక్షను జిల్లాలో పగడ్బందీగా నిర్వహించడానికి పోలీస్ నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్- 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సెంటర్ కు( 05) మంది పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అందరి సమన్వయంతో పటిష్ట భద్రత నడుమ పరీక్షలు విజయవంతంగా కొనసాగడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆర్సీఓ నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు సూచనలుపరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదు.బయోమెట్రిక్ తప్పనిసరిపరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదు. అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు. అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు అని వివరించారు.

## కరటి విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న గిరిజన విద్యార్థి

భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట ప్రజా క్షేత్రం న్యూస్ నవంబర్ 11






దమ్మపేట వాస్తవ్యులు దారబోయిన శ్రీను భద్రమ్మ( ఏఎన్ఎం) దంపతుల కుమారుడు సాయి విగ్నేష్ అంతర్జాతీయ స్థాయిలో కరటి విభాగంలో తన ప్రతిభను కనబరుస్తున్నాడు. సాయి విగ్నేష్ గంగారం స్కూల్ డిఏవి గంగారం తొమ్మిదో తరగతి చదువుతూ తన కరాటి అనేక ఛాంపియన్షిప్లను పాల్గొంటూ తన ప్రతిభను చాటుతున్నాడు. ఈ విద్యార్థి అన్ని విభాగాలలో జిల్లా స్థాయిలలో రాష్ట్ర స్థాయిలలో అంతర్జాతీయ స్థాయిలోనూ తన ప్రతిభను కనబరుస్తూ తన పథకాలు గెలుపొందుతున్నాడు. డిఏవి స్కూల్ కరాటి మాస్టర్ బాలకృష్ణ సహకారంతో క్రీడల్లో రాణిస్తూ తను చదువులో కూడా రాణిస్తున్నాడు ప్రతి ఏడు సంవత్సరాలకు ఒక సారి జరిగే ఈ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ ఈసారి మొదటి సారిగా ఇండియాకు అవకాశం దక్కటం అందులో మన డిఏవి విద్యా ర్థులు కూడా పాల్గొనడం సంతోషకరమైన విషయనీ ఉపాధ్యా యులు మెచ్చుకున్నారు గోవాలో జరిగినటు వంటి ఈ ఛాంపియ న్షిప్ అండర్ 14 కరాటిలో "కాటా" అనే విభాగం సిల్వర్ గెలు పొందటం అదేవిధంగా ఫైటింగ్ "కుమ్మితే" అనే విభాగంలో కూడా గోల్డ్ మెడల్ సాధించగలిగారు. జపాన్ నుండి కెలిన్ కోసి గ్రాండ్ మాస్టర్ ఆయన ఆధ్వర్యంలో ఉన్న హాసన్ ఇస్మాయిల్ ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది .గోవాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అంతర్జాతీయ టోర్నమెంట్లో తన ప్రతిభ కనబరిచిన సాయి విజ్ఞేశ్ అనే విద్యార్థి స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ఇలాంటి పథకాలు ఎన్నో సాధించుకుంటూ మన రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకాలు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. భారతదేశానికి పేరు ప్రఖ్యాతిని తేవాలని కోరుచున్నారు.

## తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు..

ఇచ్చోడ నవంబర్ 11(ప్రజాక్షేత్రం):



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపు దందా జోరుగా సాగుతోంది. అధిక ధరలకు బెల్టు యాజమాన్యాలు జేబులు నింపుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులలో తెల్లవారుజాము నుంచి రాత్రి 9:30 గంటల వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి.

### మత్తుకు బానిసవుతున్న యువత..

గ్రామాల్లో గల్లీగల్లీకో బెల్ట్ షాపు వెలుస్తుండడంతో యువకులు మద్యానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి మరి అధిక ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు. బెల్ట్ షాపుల్లో వేకువజామున మద్యం దొరుకుతుండడంతో మండల వ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది.

### కాంగ్రెస్? పార్టీ హామీ..

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లోని బెల్ట్ దుకాణాలను ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను ఎత్తివేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చిందని విమర్శలు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు మూసివేయాలని ఆదేశించినప్పటికీ గ్రామాల్లో తిరిగి మద్యం అమ్మకాలు ప్రారంభం కావడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలను అధికారులు అడ్డుకోవాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

### పట్టించుకోని అధికారులు..

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అబ్కారీ శాఖ అధికారుల ప్రోత్సాహంతోనే గ్రామాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా పట్టించుకోక పోవడంతో బెల్టుషాపుల నిర్వాహకులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల నిర్లిప్తతతో మద్య ం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీ శాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.


## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా శంకర్‌పల్లి వాసి



శంకర్ పల్లి నవంబర్ 11 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ గవర్నమెంట్ టీజీపి ఎస్ సి నిర్వహించిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరీక్షలో ఎంపిక కాబడి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్రాన్స్ పోర్ట్ భవన్ లో ఏఎంవిఐ నియామక పత్రాన్ని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హనుమాన్ నగర్ కి చెందిన మాల కిరణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాల బాలయ్య, విజయలలిత, కుటుంబ సభ్యులు రమ్య, శ్రీధర్ బంధుమిత్రులు పెంటయ్య, శంకరయ్య, మర్పల్లి అశోక్, నర్సింలు, రాములు, మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, స్నేహితులు, కాలనీవాసులు అభినందనలు తెలిపారు. గత నెలలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియామకమై మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ, మళ్లీ నెల రోజుల వ్యవధిలోనే అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా మరో ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తన బిడ్డ పట్టుదలకు, శ్రమకు, వినయ, విధేయతలకు ఎంతగానో గర్వపడుతూ బంధుమిత్రులతో వారి సంతోషాన్ని పంచుకున్నారు.

## శివాలయాలలో కార్తీకమాసం పూజలు



నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్, 11.(ప్రజాక్షేత్రం)

చిలిప్ చెడ్ మండల ఫైజాబాద్ గ్రామంలో సోమవారం నాడుకార్తీక మాసం ప్రారంభం నుండినేటి సోమవారం వరకు ప్రతిరోజు 4:30 గంటలకు శివుడికి నిత్యాభిషేకం. వినాయక పూజ. నవగ్రహ పూజ నిర్వహించడం జరుగుతుందికార్తీక మాసం నలుగురితో ప్రారంభమై నేటి సోమవారంతో 60 మందికి పైగా భక్తులు నిత్యం జరిగే పూజలలో ప్రతిరోజు పాల్గొంటున్నారు మూడు పువ్వులు ఆరుకాయల్లాగా దినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల అధిక సంఖ్యలో (నిత్యకాంకర్యం) పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు అని గురు స్వామి రాజేందర్ తెలియజేశారు చిలీపిచెడ్ గ్రామం లో శివుడికి కార్తీక మాసం మొత్తం నిత్యాభిషేకం నిర్వహించడం జరుగుతుంది పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గురుస్వామి మురుషత్ గౌడ్ తెలియజేశారు



## సీఎం సొంత నియోజకవర్గంలో అధికారులు అడుగు పెట్టలేని దుస్థితి : మాజీ ఎమ్మెల్యే ఆనంద్



**వికారాబాద్ నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

కొడంగల్ నియోజవకర్గం లగచర్ల గ్రామంలో ఓ ఫార్మాసంస్థ భూసేకరణ కోసం చేపట్టిన ప్రజాభిప్రాయసేకరణకు వచ్చిన కలెక్టర్ మీద దాడి జరగటం దురదృష్టకరం. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని దుద్యాలలో 1,350 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి ఫార్మా కంపెనీకి ఇవ్వాలని నిర్ణయించింది అయితే ఇక్కడి రైతుల నుండి పట్టాభూములను సేకరించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రైతులు తమ ప్రాణం లాంటి భూములను ఔషధ కంపెనీకి ఇచ్చేదే లేదని తెగేసి చెబుతునే ఉన్న పట్టింపు లేని ఈ ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తూ వారిని తీవ్ర మనోవేదనకు గురించేసింది. ఈ క్రమంలోనే వారు తిరగబడ్డారు. ఈ ఘటన కి పూర్తి బాధ్యత సిఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి, రైతుల పట్ల, అధికారుల పట్ల ఆయనకు ఉన్న కపట ప్రేమ బట్టబయలు అయింది. రేవంత్ రెడ్డి తప్పుడు నిర్ణయాల వల్ల అటు ప్రజలు, ఇటు అధికారులు ఇబ్బందులకు గురయ్యారు.

## కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచుల ఆందోళన..

**- అరెస్ట్ చేసిన పోలీసులు**



**రాజన్న సిరిసిల్ల నవంబర్ 11(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు సిరిసిల్ల కలెక్టరేట్ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సర్పంచ్‌ల ఫోరం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించడతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఆందోళన చేస్తున్న తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు తరలించారు.

## ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో అక్రమ షెడ్లు తొలగింపు

**- మళ్లీ ఒకసారి రిపీట్ అవ్వద్దు.**
**- ప్రయాణికులకు రాకపోకలు ఇబ్బంది కలగడంతో అక్రమ దుకాణాలను తొలగింపు.**




**ఆర్మూర్ నవంబర్:11(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన షెడ్లను ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు.గతంలో కూడా ఫుట్పాత్ పై షెడ్డులు ఏర్పడడంతో మున్సిపల్ అధికారులు తొలగించగా తిరిగి మళ్లీ అదే సమస్య ఉండడంతో వాహనాలకు రాకపోకలు ఇబ్బంది ఏర్పడడంతో జెసిపి సహాయంతో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన దుకాణాలను తీసివేశారు.ఇలా చేయడంతో ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు.మళ్లీ ఒకసారి ఇలా అక్రమ షెడ్లను నిర్మిస్తే వారిపై చర్య తప్పదని పోలీసులు హెచ్చరించారు.

## కలెక్టర్ పై దాడి.. ఉద్యోగుల పెన్ డౌన్..!!



**వికారాబాద్ నవంబర్ 11 (ప్రజాక్షేత్రం):**

లగచర్ల గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన దాడి ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. కలెక్టర్ మీద దాడి జరగడంపై రిపోర్ట్ ఇవ్వాలని సీఎస్, డీజీపీలను ప్రభుత్వం ఆదేశించింది. మరో వైపు కలెక్టర్‌పై దాడి చేయడాన్ని ఖండిస్తూ నిరసనకు దిగిన అధికారులు వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు దాడి చేయడాన్ని ఖండిస్తూ కలెక్టర్ కార్యాలయానికి తాళం వేసి నిరసనకు దిగిన అధికారులు.ఏకంగా కలెక్టర్‌పైనే దాడి చేస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించిన అధికారులు. రేపటి నుంచి పెన్ డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు.నిందితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించే వరకు నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేసిన అధికారులు. కలెక్టర్ పై దాడి ఘటన మీద సీఎస్ శాంతికుమారి ఇప్పటికే ఆరా తీశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ తో సీఎస్ ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఘటనపై నివేదిక పంపాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎస్ ఆదేశించారు. ఫార్మా కంపెనీల కోసం భూ సేకరణ విషయమై వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీకై జైన్ లగచర్ల వెళ్లినపుడు గ్రామస్తులు ఒక్కసారిగా ఆయనపై దాడికి దిగారు.

# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే!

- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- ప్రభుత్వ రాయితీలా కోసమే జర్నలిజం చేసేవారికి అక్రిడీటేషన్ అవసరం
- నిజం నిర్భయంగా ప్రజలకు తెలిపే పాత్రికేయులకు అక్రిడీటేషన్ అవసరం లేదు
- ప్రభుత్వం చే గుర్తింపు పొందిన పత్రిక అయితే చాలు
- డీ,జే,ఎఫ్, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేష్

**సంగారెడ్డి జిల్లా. నవంబర్, 11. (ప్రజాక్షేత్రం)**



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్‌లు ప్రవేశపెట్టింది అని సంగారెడ్డి జిల్లా డి,జే, ఎఫ్, జిల్లా జనరల్ సెక్రెటరీ పాతూరి నాగేష మాట్లాడుతూ. పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూ పోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడిటేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారని ఆరోపించారు. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటి పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరవపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే పాత్రికేయులుపై తీసుకుంటామని కొందరు అధికారులు, సీనియర్ పత్రిక విలేకరులు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు ఎవరు నకిలీఅనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్‌కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న అధికారులు, పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాదనలేం. అయితే ఎవరో కొందరు సూడో జర్నలిస్టులు చేసే అన్కెతిక వ్యవహారాలతో మొత్తం పాత్రికేయ వృత్తినే కించపర్చడం, కట్టడి చేయాలని చూడటం పాత్రికేయ వృత్తికి గొడ్డలిపెట్టువంటిదే. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే చర్యలే. అయితే ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రిడిటేషన్ ఉంటే నిజమైన జర్నలిస్టు అని ఎవరైనా చెప్పగలరా అక్రిడిటేషన్ ఉంటే ఎలాంటి నైతిక విలువలు లేకుండా పాత్రికేయ వృత్తిలో కొనసాగవచ్చా అక్రిడిటేషన్ ఉంటే హెల్మెట్ లేకున్నా వాహనాన్ని నడప వచా అలా ప్రయాణించే సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడితే గాయాలు కావా రక్తం కారదా అక్రిడిటేషన్ ఉంటే ప్రభుత్వాలు,నేతల మీద దుష్ప్రచారాలు చేయవచ్చా అక్రిడిటేషన్ ఉన్నవారు రాసేదంతా నిజమేనా ఇలా అనేక ప్రశ్నలకు నేటి పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలి. అలా చెప్పినప్పుడే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని లేకుంటే నకిలీ అని ప్రకటించే హక్కు ఉంటుంది. లేదంటే పాలకుల మెప్పుకోసమే లేక తమకు కొరకరాని వారిని అంతమొందించడానికి చేస్తున్న ప్రయత్నంగా మాత్రమే చూడాల్సి ఉంటుంది.ఇదంతా ఒక ఎత్తయితే ఓ పత్రికనో లేక యూట్యూబ్‌నో లేక వెబ్‌సైట్‌నో నిర్వహించాలంటే కొన్ని అనుమతులు ఉంటాయి. అవేమీ క్లిష్టమైనవేమీ కావు. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పత్రికా రంగానికి అమితమైన స్వేచ్ఛ ఉన్నది. అయితే స్వేచ్ఛ పేరిట అక్రమాల కు పాల్పడితే చర్యలు తీసుకోవడానికి దానికి సంబంధించిన చట్టాలు న్నాయి. అంతే తప్ప ఎవరో ఒకరిని ఇరుకున పెట్టడానికో, అంత మొందించడానికో మొత్తం పాత్రికేయ వృత్తినే కట్టడి చేసే హక్కు అటు పాలకులు ఇటు అధికారులకు లేదు. అలా ఉందని భావించాలని చూస్తే అంతకన్నా మూరత్వం, అవివేకం మరొకటి ఉండదు. ప్రతి వ్యవస్థలో మంచీ చెడు ఉన్నట్లు పాత్రికేయంలో కూడా మంచీ చెడు ఉన్నాయి. ఆ విషయాన్ని మరిచి అక్రిడిటేషన్లు అనే రాయితీల కార్డును ఉపయోగించి మొత్తం పాత్రికేయ వృత్తినే గుప్పిట్లో ఉంచుకుంటా మను కోవడం అప్రజాస్వామికమే. ఈ వ్యవహారాన్ని ఏ పాత్రికేయుడు, ఏ పజాస్వామ్యవాదులు హర్షించరు. ఈ విషయాన్ని గుర్తెరగాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నది అని సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ నగేష్ అన్నారు.

## వికారాబాద్ అడిషనల్ కలెక్టర్, కాడ చైర్మన్, ఇతర అధికారులపైన దాడిలో ప్రత్యేక్షంగా పరోక్ష్యంగా పాల్గొన్న వారిని ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**- మల్టీ జోన్ -2 ఐజీపీ వి.సత్యనారాయణ.**

**వికారాబాద్ 11 నవంబర్ (ప్రజాక్షేత్రం)**



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, కాడ చైర్మెన్ వెంకట్ రెడ్డి మొదలగు అధికారులపైనా దాడి జరిగిన సంఘటనపైన మల్టీ జోన్-2 ,ఐజీపీ వి.సత్యనారాయణ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఐజీపీ మాట్లాడుతూ. లగచర్ల, పరిసరాల ప్రాంతాలలో టీజీఇక్ భూసేకరణ ప్రజా అభిప్రాయం కొరకు జిల్లా కలెక్టర్, ఇతర సిబ్బంది,పోలీస్ అధికారులు లగచెర్ల గ్రామానికి వెళ్ళి ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన మీటింగ్ స్థలంలో కలెక్టర్ మీటింగ్ లో ఉండగా బోగమోని సురేశ్ అనే వ్యక్తి కలెక్టర్ మరియు ఇతర అధికారులపైనా దాడి చేస్తే వాళ్ళు మళ్ళీ రారు అనే ఉద్దేశ్యం తో కలెక్టర్ గ్రామంలో చాలా మంది ఉన్నారు మీరు గ్రామం లోని వచ్చి వాళ్ళ అభిప్రాయం కూడా తీసుకోండి, వారు గ్రామంలో మీతో మాట్లాడటానికి వేచి చూస్తున్నారు అని కలెక్టర్ చెడు




ఉద్దేశ్యంతో తెలిపి, కలెక్టర్, ఇతర అధికారులకు గ్రామంలోని తీసుకెళ్లి రాళ్ళతో, కర్రలతో దాడి జరిపించడం జరిగింది అని ఐజీపీ తెలిపినారు. దాడి సందర్భంగా కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తీవ్రంగా. గాయపడడం జరిగింది. వికారాబా డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి స్వల్ప గాయాలు అయినవి. ఇట్టి దాడి సంధర్భంగా బాధితుల ఫిర్యాదు మేరకు బొంరాస్పెట్ పోలీసు స్టేషన్లో 3 కేసులు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దాడిలో ప్రత్యేక్షంగా గాని పరోక్ష్యంగా గాని పాల్గొన్న వారిని ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టెక్నికల్, ఎస్ బి మరియు ఇతర అధికారుల ద్వారా ఆధారాలు సేకరించి వారిపై చర్యలు తీసు కుంటాం. ఇట్టి దాడికి ఉసిగొల్పిన ఎంతటి వారు అయిన సరే ఉపేక్షించేది లేదు. ఇట్టి దాడిలో పాల్గొన్న వారిని వీడియోల ద్వారా గుర్తించామని, వాళ్ళ సెల్ ఫోన్ కాల్ డాటా ద్వారా వారిని ప్రేరేపించిన వారిని గుర్తిస్తున్నామని వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఐజీపీ తెలిపినరు.ప్రెస్ మీట్ లో వికారాబాద్ జిల్లా ఎస్పీ. కె.నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..


## హాస్టల్ వార్డెన్ పై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

- హాస్టల్‌లో అంతా వార్డెన్ రాజ్యమే నేను పెట్టిందే తినాలి అంటూ విద్యార్థులను బెదిరింపు.
- పతిరోజు హాస్టల్లో నీళ్ల పప్పే
- ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతున్న-వార్డెన్
- హాస్టల్లో పనులన్నీ విద్యార్థులు చేయాలి.
- వారిపై తక్షణమే చర్య తీసుకోవాలి
- కలెక్టర్‌కు ఫిర్యాదు

**నిజామాబాద్ నవంబర్:11(ప్రజాక్షేత్రం):**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఉన్న బీసీ ఫ్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్‌లో చాలా దారుణదుస్థితి కనిపిస్తుంది. విద్యార్థులు కన్నీళ్లు కారుస్తూ చెబుతుంటే మనసు తళుకుమంటుంది. దేవాలయం లాంటి విద్యాసంస్థలు ఇలా ఉంటే పిల్లలు భవిష్యత్తు నాశనం అయినట్టే....హాస్టల్ వార్డెన్ సమయపాలనికి రావడం లేదు మరియు హాస్టల్లో ఉండడం లేదు పిల్లలకు భోజనంకు సంబంధించి మెనూ ప్రకారం కాక ప్రతిరోజు నీళ్ల పప్పు పెడుతుంది ఇది కూడా నాసిరకంగా నాణ్యత లేకుండా భోజనం పెడుతు న్నారు.మరియు పిల్లలను కూడా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారు.పిల్లలు వార్డెన్ రూమ్‌కి వచ్చి తమ సమస్యను చెప్పుకుంటే చిన్నపిల్లలును అని చూడకుండా కొడుతున్నారు.మరియు పిల్లలతో కూరగాయలు కోయించడం గదులను శుభ్రం చేయడం వంటి పనులను హాస్టల్లో ఉండే వర్కర్లతో కాకుండా విద్యార్థులతో చేపిస్తున్నారు.సాయంత్రం సమయంలో పిల్లలకు ఇవ్వాల్సినటువంటి స్నాక్స్ కూడా ఇవ్వడం లేదు ఆహారం మరియు నాశనం భోజనం గురించి హాస్టల్ వార్డెన్‌ను ప్రశ్నించగా మీ పేరెంట్స్ మీ ఇంటి కాడ కూడా తినడానికి తిండి లేక ఈ హాస్టల్లోకి పంపించారు. మీకు ఇది పెట్టడమే ఎక్కువ మేము పెట్టిందే తినాలి అని చిన్నతనంగా చూస్తూ మానసికగా హింసస్తున్నారు. పిల్లలని వార్డెన్ కావున ఇట్టి విషయం పైన సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అలాగే హాస్టల్లో తరచుగా పర్యవేక్షణ చేసి అధికారులు ఏ బి సి డి ఓ కూడా పర్యవేక్షణ హాస్టలను చేయడం లేదు వీళ్ళు పర్యవేక్షణ చేయకపోవడం వలనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా సెక్రెటరీ ద్యాగ శేఖర్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యా దు చేసి కలెక్టర్ వారిని తక్షణమే చర్య తీసుకోవాలని కోవడం జరిగింది.



## కన్నుల పండువగా శ్రీ నింబాద్రి లక్ష్మీ నృసింహా స్వామి కళ్యాణం




**భీంగల్ నవంబర్ :11(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్ట పైన శ్రీ లక్ష్మీ నృసింహాస్వామి కళ్యాణాన్ని కన్నుల పండువగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నంబి పార్థసారథి,విజయ సారధిలు,వేద పండితులు వాసు ఘనంగా నిర్వహించారు.శ్రీ లక్ష్మీ నృసింహాస్వామి కళ్యాణాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా,ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి వేలాది భక్తులు స్వామి కళ్యాణాన్ని కనులారా వీక్షించడానికి రావడం జరిగింది.అత్యద్భుతంగ ఉదయాన్నే మొదలు గర్భాలయంలో మూలవరులకు కళ్యాణాన్ని నిర్వహించి అందరినీ ఆనందపరిచేందుకు మరల వేలాది మంది భక్తులు గర్భాలయంలోనికి ఒకేసారి వచ్చి చూడలేరు కాబట్టి అందరినీ ఉద్ధారణ చేయాలని మళ్లీ తనదే ఉత్సవ రూపమైన ఉత్సవ స్వామిని గర్భాలయం నుండి క్రిందకు తీసుకువచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలోనికి వేలాది భక్తుల సమక్షంలో స్వర్ణాలంక భూషితుడైన ఉత్సవ స్వామివారిని తీసుకువచ్చి అదే గర్భాలయంలో జరిపిన యావత్ కళ్యాణ క్రతువు అంతా వేద మంత్రోచ్చారణతో,మేళ తాళాలు,భాజా భజంత్రీల,భక్తుల జయ జయద్వనాల నడుమ కళ్యాణాన్ని నిర్వహించడం జరిగిందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నంబి పార్థసారథి, విజయసారధిలు,వేద పండితులు వాసు తెలిపారు.భక్తుల కోరిక కోరికలు తీర్చే కొంగు బంగారమైన స్వామివారిని దర్శించుకోని కొబ్బరికాయలు కొట్టి, అన్న ప్రసాదాలను, స్వామి అక్షింతలను వచ్చిన భక్తులు స్వీకరించారు.స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు భీంగల్ సీఐ నవీన్ కుమార్,ఎస్సై జి.మహేష్ బందోబస్తు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారిని దర్శించుకున్న నిజామాబాద్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణనిజామాబాద్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ లింబాద్రిగుట్టకు వచ్చి స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు, బిజెపి పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య శాలువాతో సన్మానించడం జరిగింది.గుట్ట కింద పద్మ గంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల కొరకు ఫిల్టర్ నీళ్ల దానం ఇనాగ్రేషన్ చేయడం జరిగింది.